
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. గిబియోనీయులు మోసగించుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

## అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయడానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2:   గిబియోనీయులు మోసగించుట

**ఉద్దేశము**: సరియైన మార్గములో నడవాలంటే దేవునికి ప్రార్థించుట చాలా ముఖ్యము అని బోధించుట. అదే విధ-ముగా నమ్మకముగా ఉండుట కూడా ఎంతో ముఖ్యమైన విషయము.

**ముఖ్యాంశము**: స్కూల్ లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో మీరు ఎప్పుడైనా పాల్గొన్నారా? రాజు వేషం వేయ వలసి వస్తే రాజుల దుస్తులు, కిరీటము, కత్తి అన్నీ అలంకరించుకుంటారు కదూ! మనలను ఎవరూ గుర్తు పట్టలేరు. చాలా తమాషాగా అనిపిస్తుంది. కొందరు వ్యక్తులు తమ వేషాలను మార్చుకుని గుర్తు పట్టలేకుండా తయారై మోసగించడానికి ప్రయత్నించిన విషయాన్ని ఈ రోజు చూద్దాము.

**గతవారము**: యెరికో పట్టణమును నాశనము చేసిన ఇశ్రాయేలీయులు దేనినీ తీసుకొనరాదు అని ప్రభువు ఆజ్ఞా-పించాడు కదా? కానీ ప్రభువుకు ఒక వ్యక్తి అవిధేయత చూపాడు. అవును, ఆకాను దేవుని మాటలు లక్ష్యపెట్టలేదు. ఆకాను ఏమి చేశాడు? తన కంటికి అందంగా కనిపించిన షీనారు పై వస్త్రాన్ని, వెండిని, బంగారమును దొంగిలించి తన గుడారపు డేరా మధ్యలో గుంత తవ్వి అందులో దాచి పెట్టాడు. ఇశ్రాయేలీయులు తన మాటలు వినని యెడల వారికి శిక్ష ఉంటుంది అని దేవుడు ముందుగానే హెచ్చరించాడు. చిన్న పట్టణమైన హాయిని పట్టుకోవడానికి వెళ్ళిన ఇశ్రాయేలీయులకు ఏమి జరిగింది? వారు హాయి పట్టణస్థుల చేతిలో ఓడిపోయారు. యెహోషువ ఎందుకు అలా జరిగింది అని దేవుని ప్రశ్నించాడు. అప్పుడు మీలో ఒకరు పాపము చేశారు అని దేవుడు యెహోషువతో చెప్పాడు. ఆకాను చేసిన పాపము బయటపడిన తరువాత అతడు రాళ్లతో కొట్టి చంపబడ్డాడు. అతడు మాత్రమే కాదు గాని అతని కుటుంబము, అతనికి కలిగిన సమస్తము తో దొంగిలించిన వస్తువులు కూడా నాశనమైపోయాయి.

దేవుని ఆశీర్వాదాలు పొందడానికి తప్పక ఆయన మాటలకు విధేయత చూపించాలి అనే ముఖ్యమైన పాఠాన్ని ఇశ్రా-యేలీయులు ఆకాను సంఘటన ద్వారా నేర్చుకున్నారు. ఆకానును చంపిన తరువాత వారు హాయి పట్టణము మీదకు వెళ్లి దానిని స్వాధీనం చేసుకున్నారు. వారు దేవుని సహాయముతో ఎన్నో విజయాలు సాధించగలిగారు. వారు తిరిగి గిల్గాలుకు చేరుకున్నారు.

**గిబియోనీయులు**: హాయికి 15 కిలోమీటర్ల దూరములో గిబియోను అనే పట్టణము ఉంది. కనాను దేశములో నివసిస్తున్న ఇతరుల వలె గిబియోను వాసులు కూడా ఇశ్రాయేలీయుల వలన భయపడ సాగారు. ఇశ్రాయేలీయులు తమ దేవుని సహాయము వలన యెరికో, హాయి, ఇంకను అనేక పట్టణములను జయించిన వార్తను గిబియోనీయులు కూడా విన్నారు. ఇశ్రాయేలీయులు తమ దేశం మీదికి కూడా యుద్ధానికి వస్తారు అని వారు అనుకున్నారు. దేవుడు గొప్ప సూచక క్రియలు చూపి ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి విడిపించిన సంగతిని, ఎఱ్ర సముద్రమును దాటించిన విషయాన్ని కూడా వారు విని ఉండవచ్చు. ఇశ్రాయేలీయుల దేవుని మహాత్మ్యము, శక్తి ఎదుట తాము కూడా ఓడిపో-వుట తప్ప మరి ఏమీ చేయలేము అని వారు గ్రహించారు. మరి వారు ఏమి చేయవలసింది? పెద్దల దగ్గరకు వచ్చి - "మీ దేవుని శక్తి యందు మేము నమ్మకం ఉంచుతున్నాము మమ్మల్ని నాశనము చేయవద్దు" అని అడగవలసిం-ది. ఇశ్రాయేలీయుల దేవుని యందు విశ్వాసముంచిన రాహాబు యెరికో పట్టణస్థులతో కలిసి నశించకుండా క్షేమంగా తప్పించుకున్న విషయము కూడా గిబియోను వారికి తెలిసి ఉండవచ్చు. కానీ గిబియోనీయులు ఇశ్రాయేలీయులను బ్ర-తిమాలు కొనలేదు గాని చాలా పెద్ద పొరపాటు చేశారు. వారు కపటోపాయముతో యెహోషువను, ఇశ్రాయేలీయులను మోసగించారు.

**గిబియోనీయుల కపటోపాయము**: గిద్యోను నివాసులు యెహోషువను, ఇశ్రాయేలీయుల నాయకులను మోసం చేయుటకు ఒక మోసకరమైన ఉపాయము ఆలోచించారు. తమలో కొందరిని ఏర్పరచుకుని చాలా దూర దేశము నుండి ఎన్నో దినములు ప్రయాణము చేసినట్లుగా పాతబడిన వస్త్రాలు ధరించారు. వారు పాతబడిన బట్టలు ధరించి, పాతబడి అతుకులు వేసిన చెప్పులు తొడుగుకొని వచ్చారు. అంతేగాక తమ గాడిదలకు పాత గోనెలు వెనుక వేసి, పాత ద్రాక్షారసపు సంచులు తెచ్చుకున్నారు. వారు ఆహారముగా తెచ్చుకొనిన భక్ష్యాలు ఎండిన ముక్కలు గా మారాయి. చిన్న గుంపుగా వారు నడిచి వస్తుంటే వారు ఎంతో అలసిపోయిన వారు గా కనిపించారు. కాని వారు సమీపము లోనే

ఉంటారు అనే విషయము ఎవరూ గుర్తించలేకపోయారు.

ఇశ్రాయేలీయులు దిగిన గిల్గాలు ప్రాంతమునకు వారు వచ్చారు. వారు యెహోషువ మరియు ఇశ్రాయేలీయులతో - "మేము దూర దేశమునుండి వచ్చిన వారము. మాతో ఒక నిబంధన చేయుడి" అని అన్నారు. అయితే ఇశ్రాయేలీయులలో కొందరు వారి మాటలు నమ్మక - "మీరు మా మధ్యను నివసించుచున్న వారేమో మేము మీతో ఎలాగు నిబంధన చేయగలము" అని ప్రశ్నించారు? యెహోషువ వారిని - "మీరు ఎవరు, ఎక్కడ నుండి వచ్చితిరి?" అని ప్రశ్నించినప్పుడు వారు - "నీ దేవుని నామమును బట్టి నీ దాసులమైన మేము బహుదూరము నుండి వచ్చితిమి. ఏలయనగా ఆయన కీర్తిని ఆయన ఐగుప్తు దేశములో చేసిన సమస్తమును వింటిమి. అప్పుడు మా పెద్దలును మా దేశానివాసులందరును మీతో నిబంధన చేసుకొనునట్లు మమ్మును పంపిరి. మీ యొద్దకు రావలెనని బయలుదేరిన దినమున మేము సిద్ధ పరచుకుని మా ఇండ్ల నుండి తెచుకొనిన మా వేడి భక్ష్యములు ఇవే ఇప్పటికి అవి ఎండి ముక్కలాయెను. ఈ ద్రాక్షారసపు తిత్తులు మేము నింపి నప్పుడు అవి క్రొత్తవే, ఇప్పటికి అవి చినిగి పోయి బహు దూరమైన ప్రయాణము చేసినందున ఈ మా బట్టలును చెప్పులును పాతగిలి పోయెను" అని చెప్పారు. కాని వారు చెప్పినవన్నీ అబద్ధాలు. యెహోషువ, ఇశ్రాయేలీయుల నాయకులు వారి మాటలు నమ్మారా? అవును నమ్మారు.

**యెహోషువ గిబియోను వారిని స్నేహితులుగా చేసుకొనుట**: యెహోషువ, ఇశ్రాయేలీయులు గిబియోను వారు తెచ్చిన ఆహారములో కొంత భుజించారు. ఆహారము భుజించిన తరువాత యెహోషువ వారితో సమాధానపడి వారిని నాశనము చేయకుండా బ్రతుకునట్లు నిబంధన చేసుకున్నారు. ఆ సమయములో యెహోషువ, ఇశ్రాయేలీయుల నాయకులు దేవుని సహాయం కొరకు ప్రార్థించ లేదు, వారు తమ స్వంత ఆలోచనలు అనుసరించి వారితో నిబంధన చేసుకున్నారు.

వారితో నిబంధన చేసుకున్న తరువాత మూడు దినములకు వారు తమకు పొరుగువారు, తమ మధ్యలో నివసించుచున్నవారే అని ఇశ్రాయేలీయులు తెలుసుకున్నారు. గిబియోనీయులు తమను మోసం చేసినట్లు వారు గ్రహించారు. వారి వేషము, మాటల వలన ఇశ్రాయేలీయులు మోసపోయి వారిని నాశనము చేయకుండునట్లు నిబంధన చేసుకున్నారు. గిబియా నివాసులు చేసిన మోసము యెహోషువకు, ఇశ్రాయేలీయులకు కోపము కలిగించింది కాని, వారు చేసిన ప్రమాణం వలన ఏమీ చేయలేక పోయారు. అప్పుడు యెహోషువ వారిని పిలిపించి - "మీరు మా మధ్యను నివసించు వారై ఉండియు మేము మీకు బహు దూరముగానున్న వారమని చెప్పి మమ్మునేల మోసపుచ్చితిరి? ఆ హేతువు (కారణము) చేతను మీరు శాపగ్రస్తులగుదురు. దాస్యము మీకెన్నడును మానదు. నా దేవుని ఆలయమునకు మీరు కట్టెలు నరుకు వారును, నీళ్లు చేదు వారునైయుండక మానరు" అని చెప్పాడు. యెహోషువ మాటలకు గిబియోనీయులు ఎంతో సంతోషించారు. వారు యెహోషువతో - "నీ దేవుడు ఈ సమస్త దేశమును మీకిచ్చి మీ యెదుట నిలువకుండ ఈ దేశ నివాసులందరిని నశింపచేయునట్లు తన సేవకుడైన మోషేకు ఆజ్ఞాపించెనని నీ దాసులకు రూఢిగా తెలుపబడెను గనుక మేము మా ప్రాణముల విషయములో నీ వలన మిక్కిలి భయపడి ఈలాగు చేసితిమి. కాబట్టి మేము నీ వశమున నున్నాము మాకేమి చేయుట నీ దృష్టికి న్యాయమో ఏది మంచిదో అదే చేయుము" అని ప్రత్యుత్తర మిచ్చారు. యెహోషువ ఆ దినమందే సమాజము కొరకు, ప్రభువు ఏర్పరచుకొను చోటుననుండు బలిపీఠము కొరకును కట్టెలు నరుకు వారుగాను నీళ్లు చేదు వారుగాను వారిని నియమించాడు.

**సందేశము**: గిబియోనీయులు ఇశ్రాయేలీయులను ఎందుకు మోసం చేశారు అని మనము అర్థం చేసుకొనవచ్చు. ఇశ్రాయేలీయుల దేవుడు మహా శక్తిమంతుడు గనుక తన వాగ్దానం ప్రకారము కనాను దేశమును తప్పక వారికి స్వాస్థ్యముగా ఇస్తాడు అని వారికి అర్థమైంది. తాము సురక్షితంగా ఉండడానికి అబద్ధాలు చెప్పడం చాలా పొరపాటు. వారు యెహోషువ దగ్గరకు వెళ్లి, మీ దేవుని పరాక్రమమును విశ్వసిస్తున్నాము అని, తమకు కీడు చేయకుండా వదిలిపెట్టమని అడిగి ఉండవలసింది. తన యందు విశ్వాసముంచి దగ్గరకు వచ్చిన వారిని దేవుడు ఎప్పుడూ త్రోసి వేయడు. దానికి ముందు రాహాబు కూడా ప్రభువును విశ్వసించి రక్షించబడింది.


గిబియోనీయులు కపటముగా ఒక ఉపాయము ఆలోచించారు. యెహోషువ, ఇశ్రాయేలీయుల పెద్దలు తమకు అన్నీ తెలుసు గనుక దేవుని నడిపింపు కొరకు అడగవలసిన అవసరం లేదని భావించారు. వారు దేవుని సహాయం కొరకు ప్రార్థించి ఉంటే తప్పక దేవుడు వారిని సరియైన జ్ఞానముతో నింపి నడిపించేవాడు. కాని వారు తమ సొంత నిర్ణయాలు చేసుకున్నారు. వారు చేసిన పొరపాటు తరువాత చాలా సమస్యలు ఎదుర్కొనుటకు కారణమైంది.

**అన్వయింపు**: ఈరోజు మనము నేర్చుకొనిన కథ నుండి రెండు ముఖ్యమైన పాఠములు గుర్తు పెట్టుకోవాలి. మనము ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలి తెలియనప్పుడు తప్పక దేవునికి ప్రార్థించాలి. క్రైస్తవులు తమకు ఇష్టం వచ్చినట్లు కాదు గాని దేవునికి ఇష్టమైన రీతిలో నిర్ణయాలు తీసుకోవాలి. మనము పెద్దవారమైనప్పుడు చాలా పెద్ద విషయాల-లో నిర్ణయాలు తీసుకొనవలసి ఉంటుంది. ఎక్కడ స్థిరపడాలి, ఏ ఉద్యోగం చేయాలి, ఎవరిని వివాహం చేసుకోవాలి, ఇలా ఎన్నో విషయాలలో నిర్ణయాలు చేయాలి. తనను వేడుకుని ప్రార్థించిన వారికి ప్రభువు తప్పక మంచి ఆలోచ-నను అనుగ్రహిస్తాడు. సామెతలు 3:6 లో - "నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును" అని వ్రాయబడి ఉన్నది. మనము చూపినప్పుడు ఆయన మన హృదయాలలో శాంతిని సమాధానాన్ని నింపుతాడు.


రెండవదిగా అబద్ధములు చెప్పడం చాలా పెద్ద నేరము అనే విషయాన్ని మనము నేర్చుకోవాలి. మన మాటలలో అబ-ద్ధాలు చెప్తుంటాము, కొన్నిసార్లు మాటల ద్వారా మోసం చేస్తూ ఉంటాము మరికొన్ని సార్లు మనలో లేని వాటిని గిబి-యోనీయుల వలె కపటముగా చూపించి మోసం చేస్తుంటాము. అబద్ధములాడు నాలుక ప్రభువు కు హేయము అని సామెతల గ్రంథము లో వ్రాయబడింది. ప్రభువైన యేసు ఈ భూమి మీద నివసించిన దినములలో ఒక్కసారి కూడా అబద్ధం చెప్పలేదు. ఆయన సత్యాలు మాత్రమే మాట్లాడేవాడు, బోధించేవాడు. అబద్ధం చెప్పకూడదు అనేది దేవు-ని పది ఆజ్ఞలలో ఒకటి. అబద్ధము లాడువారు పరలోకమునకు వెళ్ళలేరు అని ప్రకటన 21:27 లో ఉంది. యేసు మాత్రమే మనందరి పాపములు క్షమించ గలిగినవాడు. మీరు ఎప్పుడైనా అబద్ధాలు చెప్పారా? అందరము ఏదో ఒక సమయములో అబద్ధాలు చెప్తుంటాము. కాని మనము ఆ విషయము గురించి పశ్చాత్తాప పడవలసిన అవసరం ఉంది. తల్లిదండ్రులు మనము చేసిన పొరపాట్లకు శిక్షిస్తారు అనే భయంతో అబద్ధాలు చెప్పి తప్పించుకుంటుంటాము. మనము చేసిన తప్పులు తల్లిదండ్రులకు తెలియకపోయినా, దేవుడు సమస్తము ఎరుగగలడు. తన పాపములను దేవుడు పూర్తిగా క్షమించి వేశాడు అని తెలిసిన క్రైస్తవులు ఎంతో సంతోషంగా ఉండగలరు. క్రైస్తవులు అబద్ధములు చెప్పకుండా ఉండుటకు ప్రభువు సహాయం చేస్తాడు (సామెతలు 13:5).

**కంఠతవాక్యము**: ప్రభువా, నా నోటికి కావలి యుంచుము, నా పెదవుల ద్వారమునకు కాపు పెట్టుము (కీర్తన-లు141:3).

# గిబియోనీయుల మోసం



# గిబియోనీయుల మోసం




గిబియోనీయులు చాలా దూరం నుండి ప్రయాణం చేసి వచ్చినట్లు నటించి యెహోషువను మోసం చేశారు. యెహోషువ అధ్యా. 9

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కి | గి | బి | యో | ను | త | ద్రా | క్షా | ర | స | ము | య | ఋ | య | ర |
| ర్య | గి | ల్గా | లు | ఏ | లె | బా | నో | ను | యె | ఛ | ఛ | ఏ | శ | త |
| త్యా | అ | య | ఛ | త | ఐ | గు | ప్తు | ర | హో | ప | ఛ | ఏ | ఘ | ర |
| రీ | ష్తా | మ | హా | స | ము | ద్ర | ము | సీ | షు | ఢ | ఆ | త | ఢ | త |
| ము | రో | ఛ | ప | ర | ఛ | ఢ | ఛ | హో | వ | ఢ | ఆ | ఋ | ఏ | ఛ |
| శ | తు | య | త | య | ఆ | ఛ | ఛ | ను | ఇ | మ | న్య | ము | లు | ఆ |
| ఋ | యె | బూ | సీ | యు | లు | శ | కె | యె | శ్రా | ఛ | ఋ | ఢ | ఘ | ఘ |
| ర | గా | బె | భ | భ | ఢ | ఛ | ఫీ | రి | యే | ఛ | లో | య | ఛ | భ |
| నీ | డి | యే | భ | ఋ | ఋ | భ | రా | కో | లు | ఏ | శ | య | ఏ | ఋ |
| ళ్లు | ద | రో | ఏ | శ | హి | వ్వీ | యు | లు | య | త | త | ఢ | ప | శ |
| చే | లు | తు | శ | హె | శ | ఋ | ఋ | ఆ | బా | త | ఋ | భ | య | ర |
| దు | ప | శ | చె | ష్బో | త | ఛ | ఏ | ఛ | షా | ఆ | ఆ | భ | భ | త |
| వా | త | ఆ | ప్పు | ను | శ | య | ఘ | ప | ను | ఆ | ఢ | ఏ | ఆ | ఢ |
| రు | ఢ | ప | లు | ప | ఆ | త | ఋ | ఘ | శ | ర | భ | శ | ఛ | య |
| ఋ | ఋ | ఏ | ఏ | త | ఛ | ఏ | ఘ | య | ఛ | ఋ | ఆ | ఘ | ఢ | ర |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. మన్యములు
2. లోయ
3. మహాసముద్రము
4. లెబానోను
5. హివ్వీయులు
6. యెబూసీయులు
7. యెహోషువ
8. ఇశ్రాయేలు
9. గిబియోను
10. యెరికో
11. గాడిదలు
12. ద్రాక్షారసము
13. చెప్పులు
14. గిల్గాలు
15. ఐగుప్తు
16. సీహోను
17. హెష్బోను
18. బాషాను
19. అష్తారోతు
20. కెఫీరా
21. బెయేరోతు
22. కిర్యత్యారీము
23. నీళ్లుచేదువారు